జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | 16 | ఫిబ్రవరి | 2024 పేజీలు: 8

## తీన్మార్ మల్లన్నని కలిసిన కట్టెబోయిన అనిల్ కుమార్



హాలియా,ఫిబ్రవరి15(ప్రజా జ్యోతి) : క్యూ న్యూస్ మీడియా గ్రూప్ అధినేత తీన్మార్ మల్లన్న ఏకే పౌండేషన్ చైర్మన్ కట్టే బోయిన అనిల్ కుమార్ గురువారం హైదరాబాదులోని తాజ్ కృష్ణ హెూటల్ లో మర్యాదపూర్వకముగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా మల్లన్న నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో నిరుద్యోగ యువత కోసం ఏకే ఫౌండేషన్ చైర్మన్ అనిల్ కుమార్ వివిధ ప్రవేట్ కంపెనిలలో ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం జాబ్ మేళాలు ఏర్పాటు చేయడం, ప్రభుత్వ ఉద్యోగాలు, కాంపిటీషన్ పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్న నిరుపేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం,ఉచిత కోచింగ్ ఇప్పించడం అభినందనీయమని అన్నారు.నేటి యువతకు అనిల్ కుమార్ ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కట్టెబోయిన సైదులు,మన్నెం కోటి ఉన్నారు.



## కాటన్‌తో పాటు సిల్క్ ఉత్పత్తులపై
# దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

నల్లగొండ పిబ్రవరి 15(ప్రజాజ్యోతి): కాటన్ తో పాటు సిల్క్ ఉత్పత్తులపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మరమగ్గాల నేత కార్మికులకు సూచించారు. గురువారం ఆమె నల్లగొండ జిల్లా కేంద్రంలోని పద్మా నగర్ లో ఉన్న పవర్ లూమ్ యూనిట్లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పవర్ లూమ్ మిషన్ల డైయింగ్, మార్కెటింగ్, రా మెటీరియల్, అమ్మకాలు, గిరాకీ, లాభాలు తదితర విషయాలను పవర్ లూం నేత కార్మికులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక అక్కడ పనిచేస్తున్న నేత కార్మికులతో మాట్లాడారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మరమగ్గాల ద్వారా నేత ఉత్పత్తులు చేస్తున్న నేత కార్మికులందరూ పంచలు, లుంగీల తో పాటు, బెడ్ షీట్ల తయారీ పై సైతం దృష్టి సారించాలని, వీటిని హాస్పిటల్ లు, ఇతర ప్రదేశాలలో ఎక్కువగా వినియోగించుకునేందుకు



అవకాశం ఉన్నందున మంచి మార్కెటింగ్ ఉంటుందని తెలిపారు. అంతే కాకుండా కాటన్ తో పాటు సిల్క్ ఉత్పత్తులపై దృష్టి సారించాలని ఆమె సూచించారు. పవర్ లూమ్స్ ద్వారా మరిన్ని ఉత్పత్తులు చేపట్టి ఆర్థికంగా ఇంకా ఎదిగేందుకు కృషి చేయాలని ఆమె కోరారు. కలెక్టర్ వెంట స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, చేనేత శాఖ డెవలప్మెంట్ ఆఫీసర్ రంజిత్ కుమార్, నేత సంఘాల ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## పలు అభివృద్ధి పనులకు
# శంకుస్థాపన



రామన్నపేట,ఫిబ్రవరి,15(ప్రజా జ్యోతి). కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.ఆయన రామన్నపేట పట్టణంలో 20 లక్షలు, సిరిపురం గ్రామంలో 10 లక్షలు, వెల్లంకి గ్రామంలో 20 లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణాల, గ్రామాల రూపురేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తి లేదన్నారు. నకిరేకల్ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పున్న లక్ష్మి జగన్మోహన్ ,ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రేహాన్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, మండల అధ్యక్షుడుహొసిరిగిరెడ్డి మల్లారెడ్డి, జిల్లా నాయకులు గంగుల వెంకట రాజిరెడ్డి,గుత్తా నర్సింహా రెడ్డి, పున్న రమేష్,జెల్లా వెంకటేశం, గోదాసు పృథ్వీరాజ్, తాటీ పాముల శేఖర్, కనుతాల భాస్కర్ రెడ్డి,ఆయిటిపాముల పెద్దులు, రామిని రమేష్,ఎండి జమీరుద్దీన్,ఎడ్ల సురేందర్ రెడ్డి, నకిరేకంటి రవీందర్,ఎండి అక్రమ్, సాల్వేర్ లింగం ,నోముల ప్రవీణ్, కొంగరి భాస్కర్, గుంటోజి మధు, ఎన్ మధు, పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఎఫ్.ఎల్.సి, మాక్ పోలింగ్ నిర్వహణ

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించి ఈవీఎం గోడౌన్ సీల్.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు.

2



## 300 క్వింటాల పిడిఎస్ బియ్యం సీజ్

ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కు పాదం

సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

2





## నాగార్జునసాగర్ మున్సిపాలిటీ

# హస్తగతం

**చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం**

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):హాొనందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ చీలిక వర్గం, కాంగ్రెస్ కౌన్సిలర్లు మొత్తం తమ్మిది మంది ఓటేశారు. దీంతో మున్సిపల్ చైర్‌పర్సన్ కర్ణ అనూష శరత్ రెడ్డి, వైస్ చైర్మన్ మంద రఘువీర్ (బిన్నీ) తమ పదవులను కోల్పోయారు. గురువారం మున్సిపల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించిన ఆర్డీవో చెన్నయ్య ఆధ్వర్యంలో 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ ప్రతిపాదించగా.. మిగతా ఎనిమిది మంది సభ్యులు ఆమోదించారు. మున్సిపాలిటీలోని 11 మంది సభ్యులు ఉండగా 9 మంది సభ్యులు ఏక తాటిపై ఉండడంతో చైర్‌పర్సన్‌కు పదవీ గండం తప్పలేదు. మున్సిపల్ పీఠం కోల్పోవడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో నిరాశ అలముకుంది. మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో కాంగ్రెస్‌కు చెందిన వారే తదుపరి చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యే అవకాశం ఉంది. నియోజకవర్గం నుంచి కాంగ్రెస్‌కు చెందిన కుందూరు జయవీర్ రెడ్డి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

**-హాజరైన తొమ్మిది మంది కౌన్సిలర్లు**

చైర్ పర్సన్‌కు వ్యతిరేకంగా నోటీసులు అందజేసిన తొమ్మిది మంది సభ్యులు గురువారం నేరుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, తిరుమలకొండ మోహన్ రావు, మంగత నాయక్, రమేష్, రమావత్ శిరీష మోహన్ నాయక్, ఆదాసు నాగరాణి విక్రమ్, నిమ్మల ఇందిరా, అన్నపూర్ణ, సంద్యాల శ్వేతారెడ్డి ఉదయం 11:30కు కౌన్సిల్ సమావేశ మందిరానికి చేరుకున్నారు. కోరంకు సరిపడా హాజరు ఉండడంతో ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఆర్డీవో మేరకు ఫొటో, వీడియో చిత్రీకరణతో తొమ్మిది మంది కౌన్సిలర్ల సంతకాలు సేకరించారు. అనంతరం చైర్‌పర్సన్ కర్ణ అనూష శరత్ రెడ్డిపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా, వ్యతిరేకంగా ఓటింగ్ నిర్వహించారు. అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా తొమ్మిదికి తొమ్మిది మంది కౌన్సిలర్లు చేతులు పైకి ఎత్తడంతో, అవిశ్వాస తీర్మానం నెగ్గిందని ధ్రువీకరించారు. కొత్త చైర్ పర్సన్ ఎన్నికకు తేదీ ప్రకటిస్తామని తెలిపారు.

**-కొత్త చైర్ పర్సన్, వైస్ చైర్మన్ల ఎంపికపై ఉత్కంఠ**

నందికొండ మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్‌ల రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ ఆమోదించిన అనంతరం నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక కోసం నోటిఫికేషన్ విడుదల కానుంది. ఇందుకు దాదాపు వారం, పది రోజులు సమయం పట్టే అవకాశం ఉంది. నోటిఫికేషన్ వెలువడగానే చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక జరుగనున్నది

# 300 క్వింటాల పిడిఎస్ బియ్యం సీజ్

**ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణా పై ఉక్కు పాదం**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**





సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి): ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం అక్రమంగా రవాణా చేస్తే ఉక్కు పాదం మోపుతామని సూర్యాపేట జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్ హెగ్డే బికె హెచ్చరించారు.12 లక్షల రూపాయల విలువ చేసే ప్రజా పంపిణీ బియ్యం,ఒక లారీ,మూడు అశోక్ లేలాండ్ వాహనాలు సీజ్ చేసి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న సందర్భంగా ఆయన గురువారం జిల్లా కేంద్రంలో విలేకరులకు వివరాలను వెల్లడించారు. ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణాలో ప్రధాన నిందితుడు అయిన కోదాడ పట్టణానికి చెందిన షేక్ మీరా అలీ పరారీలో ఉన్నాడని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా కు చెందిన లారీ డ్రైవర్ భత్తుల గురవయ్య, లారీ క్లీనర్ గద్దల వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా కూసుమంచికి చెందిన డ్రైవర్ కం ఓనర్ వద్యా మంగులాల్, డ్రైవర్ పెని గుంట నరేష్ లను అరెస్టు చేసి చీటింగ్ కేసు, నిత్యావసరాల వస్తువుల దుర్వినియోగ చట్టం ప్రకారం కేసు నమోదు చేశామని చెప్పారు. నిందితులు గ్రామాలలో తిరుగుతూ తక్కువ ధరకు బియ్యం కొని హైదరాబాద్ కు తరలిస్తున్నారని చెప్పారు. బుధవారం సూర్యాపేట జనగామ క్రాస్ రోడ్డు వద్ద నమ్మదగిన సమాచారం మేరకు సూర్యాపేట సిఐ జి. రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎస్సై బి ప్రవీణ్ కుమార్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహిస్తుండగా లారీ నెంబర్ ఏపీ 16 టివై 63 16 లారీ ఆపి తనిఖీ చేయగా 200 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నారని, నిందితులు ఇచ్చిన సమాచారం ప్రకారం పోలీసులు కూసుమంచి గ్రామానికి వెళ్లి అక్కడ తనిఖీ చేయగా మూడు అశోక్ లేలాండ్ వాహనాల్లో 100 కింటాల ప్రభుత్వం రేషన్ బియ్యం పట్టుకోవడం జరిగిందన్నారు.

క్షేత్రస్థాయిలో విచారణ దోషులు ఎవరిని వదలం ఎటువంటి వారైనా చట్టప్రకారం చర్యలు

ప్రజా పంపిణీ బియ్యం లబ్ధిదారులకు చేరాలి

ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణా విషయంలో క్షేత్రస్థాయిలో పక్కాగా విచారణ జరపనున్నామని,దోషులు ఎంతటి వారైనా వదిలేది లేదని,ఎవరిని వదలమని,చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఎస్పీ రాహుల్ హెచ్చరించారు. ప్రజా సంక్షేమం దృష్ట్యా పిడిఎస్ బియ్యం లబ్ధిదారులకు చేరాలని చెప్పారు.ప్రభుత్వం ఒక మంచి లక్ష్యం ఉద్దేశంతో, ప్రజల సంక్షేమ కోసం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యాన్ని అందిస్తుందని,ఈ బియ్యం లబ్ధిదారులకు చేరకుండా అక్రమాలకు పాల్పడవద్దని,రీసైకిలింగ్ చేయవద్దని,అక్రమ రవాణాను క్షేత్రస్థాయిలో అరి కట్టడానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి నిరంతరం కృషి చేస్తామని వివరించారు.మిల్లర్లు,అంతర్రాష్ట్ర రవాణాపై పోలీస్ నిఘా ఉన్నదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.ప్రజా పంపిణీ బియ్యం విషయంలో రేషన్ డీలర్లు,మిల్లర్లు కూడా బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు.అక్రమాలకు పాల్పడి విలువైన జీవితాలను జైలు పాలు చేయవద్దని,ఇలాంటి నేరాలు అలవాటుగా చేసే వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.సివిల్ సప్లై అధికారులతో సమన్వయం చేసుకొని పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా,ఇతర అక్రమ వ్యాపారాలను అరికట్టడానికి కృషి చేస్తున్నట్టు వివరించారు.ఎక్కడైనా ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నట్లయితే ప్రజలు పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అక్రమంగా రవాణా చేస్తున్న 300 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యాన్ని పట్టుకోవడంలో పనిచేసిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు.ఈ విలేకరుల సమావేశంలో సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ జి.రాజశేఖర్ ఎస్సై బి.ప్రవీణ్ కుమార్, సిబ్బంది కృష్ణ, కరుణాకర్,సైదులు,ప్రతాప్ తదితరులు ఉన్నారు.

# ఆధార్ సెంటర్ లేక ప్రజల అవస్థలు




నిడమనూరు, ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి):హాఆధార్ అవస్థలు అన్నీ ఇన్నీ కావు.. ప్రస్తుతం ఏ పనికావాలన్నా ఆధార్ ఉండాల్సిందే.. అది లేకపోతే పని జరగడం లేదు. పోనీ ఆధార్ చేయించుకుందామంటే ఆ అవకాశమూ లేదు. ఎందుకంటే ఎక్కడికక్కడ ఆధార్ కేంద్రాలు మూతపడిపో యాయి. దీంతో ఆధార్ చేర్పు లు, మార్పులకు జనాలు అష్టకష్టాలు పడుతున్నారు. దిక్కుతోచక దీనంగా తిరుగుతున్నారు. పెద్దవూర మండల కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రాలు లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాల అందుకోవాలంటే ఆధార్ తప్పనిసరి. మరి ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఆధార్ నమోదు సెంటర్ నల్గొండ జిల్లా పెద్దవూర మండల కేంద్రంలో గత ఏడాది నుండి మూతపడి ఉండడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రేషన్ బియ్యం తీసుకోవాలంటే ప్రతి ఒక్కరు ఆధార్ కలిగి ఉండి రేషన్ కార్డుకి ఆధార్ లింక్ చేసుకొని ఉండాలని కేంద్ర ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో, మండలంలోని పలు రేషన్ సెంటర్లలో వృద్ధులకు, చిన్నపిల్లలకు వేలిముద్రలు పడకపోవడంతో రేషన్ షాప్ దారులు ఆధార్ అప్డేట్ చేసుకోవాలని సూచిస్తున్నారు. పెద్దవూర, హాలియా, నాగార్జునసాగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆధార్ నిర్వాహకులపై ఆరోపణలు రావడంతో ఆధార్ కేంద్రాలను తొలగించారు. దీంతో ఆధార్ సెంటర్లు పనిచేయకపోవడంతో దూర ప్రాంతాల్లో ఉన్నటువంటి నల్గొండ, మిర్యాలగూడ, మల్లేపల్లి ఆధార్ సెంటర్లకు వెళ్లాల్సి వస్తుందని, వెళ్లినా అక్కడ సీరియల్ రావాలంటే మూడు రోజుల సమయం పడుతుందని, గిరిజన ప్రాంతాలు కావడంతో కూలి పనులు మానుకొని వెళ్లాల్సి వస్తుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# విజయవంతంగా ఎఫ్.ఎల్.సి, మాక్ పోలింగ్ నిర్వహణ

**రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించి ఈవీఎం గోడౌన్ సీల్.**

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**



సూర్యాపేట కలెక్టరేట్ ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):సూర్యాపేట జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎఫ్.ఎల్.సి. ని మాక్ పోలింగ్ విజయవంతంగా చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.గురువారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదాం ను అదనపు కలెక్టర్ తో సి.హెచ్. ప్రియాంక తో కలసి సందర్శించి చేపట్టిన మాక్ పోల్ ను పరిశీలించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి ఫిబ్రవరి 5 నుండి చేపట్టిన ఎఫ్.ఎల్.సి, మాక్ పోలింగ్ విజయ వంతంగా చేపట్టాని ఈసీఐఎల్ ఇంజనీర్లు,రెవెన్యూ సిబ్బంది ని ఎఫ్.ఎల్.సి లో సద్వినియోగం చేసుకున్నామని అన్నారు.మొత్తం వివిప్యాట్స్ 1847,బి.యు లు 2689,సి.యు లు 1736 ఎఫ్.ఎల్.సి. చేపట్టామని అలాగే తదుపరి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహణలో 1200 ఓట్లకు గాను 75 రౌండ్స్ కు 2 శాతం,1000 ఓట్లకు గాను 64 రౌండ్స్ కి ఒక శాతం,అలాగే 500 ఓట్లకు గాను 32 రౌండ్స్ కి ఒక శాతం మాక్ పోలింగ్ నిర్వహించి ముగించడం జరిగినదని అన్నారు.మాక్ పోల్ అనంతరం ఈవీఎం గోడౌన్ లో భద్రపరిచి అన్ని రాజకీయ ప్రతినిధుల సమక్షంలో సీలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ లు సూర్యాపేట కృష్ణయ్య,హుజూర్ నగర్ జగదీశ్వర్ రెడ్డి,కోదాడ సూర్యనారాయణ,ఆయా నియోజక వర్గాల తహశీల్దార్లు,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు,కాంగ్రెస్ పార్టీ నుండి చకిలం రాజేశ్వర రావు,బి.జి.పి. నుండి అబిడ్,బి.ఆర్.ఎస్.దేవర శెట్టి సత్యనారాయణ,సి.పి.యం.నుండి కోట గోపి,వై.ఎస్.ఆర్. సి.పి. దేగల రమేష్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తిమ్మాపురం జన్మదిన వేడుకలు

రామన్నపేట,ఫిబ్రవరి15,(ప్రజా జ్యోతి): కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం.

రామన్నపేట మండలం వెల్లంకి, సర్నెనిగూడెం ఎంపీటీసీ, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు తన నివాసంలోహౌ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజా ప్రతినిదులు,అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.





## పోగొట్టుకున్న మొబైల్స్ అప్పగించిన టూ టౌన్ పోలీసులు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలో రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మూడు మొబైల్ ఫోన్లను గురువారం బాధితులకు అప్పగించినట్లు సిఐ పి నాగార్జున తెలిపారు.



సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సి ఐ ఇ ఆర్ ) పోర్టల్‌ను ఉపయోగించి పోగొట్టుకున్న, దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను గుర్తించి, ఈరోజు వాటిని నిజమైన యజమానులకు తిరిగి అందజేశారు. ఈ మొబైల్ ఫోన్‌లను ట్రేస్ చేసిన మిర్యాలగూడ టూ టౌన్ కానిస్టేబుల్ రామకృష్ణ ను సిఐ అభినందించారు.

## సమాజంలో పత్రికలది కీలక పాత్ర

**ప్రజా జ్యోతి డైరీని ఆవిష్కరించిన ఎస్సై ముత్తయ్య**

హుజూర్ నగర్ ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి): నవ సమాజ నిర్మాణంలో పత్రికలది కీలక పాత్ర అని హుజూర్ నగర్ ఎస్ఐ ముత్తయ్య అన్నారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్ నందు ప్రజా జ్యోతి నూతన సంవత్సర డైరీ నీ ఎస్సై ముత్తయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు పత్రికలు వారధిగా ఉండాలని సమాజంలో మంచి చేడుల పై కథనాలు అందిస్తూ ప్రజలకు బాసటగా నిలబడాలని అన్నారు. అనతి కాలంలోనే ప్రజా జ్యోతి దిన పత్రిక విభిన్న కథనాలను అందిస్తూ పాఠకుల అభిమానాన్ని చురుగొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బలరాం రెడ్డి డివిజన్ ఇంచార్జీ ఇందిరాల రామకృష్ణ మండల రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# భూమికోసం భుక్తి కోసం పోరాడిన మహనీయుడు ధర్మభిక్షం

**సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు**

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి): సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని భూమికోసం, భుక్తి కోసం పోరాడిన మహనీయుడు ధర్మభిక్షం అని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో గీత పనివారుల సంఘం ఆధ్వర్యంలో బొమ్మగోనీ ధర్మబిక్షం 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రమటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గోద శ్రీరాములు మాట్లాడుతూ ధర్మబిక్షం 3 సార్లు ఎమ్మెల్యేగా, 2 సార్లు ఎంపీగా గెలిచి ప్రజలకు ఎనలేని సేవ చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల



కార్యదర్శి గోడల నాగభూషణ్, గీత పనివారుల సంఘం జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్, బండి యాదగిరి, కట్కూరి సత్యనారాయణ, తంతరపల్లి బసవయ్య, సుదర్శన్, సురుకంటి సాయిరెడ్డి, మిరియాల కృష్ణమూర్తి, వలందాస్ సోమయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎంపిడిఓకు సమ్మె నోటీసు

యాదాద్రి(వలిగొండ)ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి న్యూస్):వలిగొండ : మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ జితేందర్ రెడ్డి కి గురువారం ఈ నెల 16 న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భముగా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రసిడెంట్ పైళ్ల ఘణపతి రెడ్డి మాట్లాడుతూ నేటి నుండి జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ లో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులందరూ పాల్గొనాలని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా అన్ని యూనియన్ల కార్మికులు పాల్గొని కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు అమలు చేయాలని, ప్రతి కార్మికునికి పదివేల రూపాయల ఫెన్షన్ ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్లను మరియు విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలని, ధరల పెరుగుదలను అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లలిత రేణుక నరసమ్మ, లక్ష్మమ్మ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని దుండగులు 48వేల నగదు చోరీ



మిర్యాలగూడ, ఫిబ్రవరి 15, ( ప్రజా జ్యోతి ): పట్టపగలే దొంగలు రెచ్చిపోయారు... తాళం వేసిన ఇంటిని కొల్లగొట్టి 48 వేల నగదు దోచుకుపోయిన సంఘటన గురువారం మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన శివనేని లక్ష్మి కూలి పనులకు వెళ్ళింది, ఇరువురు కుమార్తెలు ఇంటికి తాళం వేసి కాలేజీకి వెళ్లిపోయారు. ఇది అదునుగా భావించిన గుర్తు తెలియని దుండగులు తాళం పగలగొట్టి ఇంటిలోకి ప్రవేశించి బీరువా తలుపులు తెరిచి కుమార్తె వివాహం కోసం దాచుకున్న 48 వేల రూపాయల నగదు అపహరించకపోయినట్లు బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సంఘటనపై మిర్యాలగూడ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై సతీష్ క్లూస్ టీం తో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పద్మ శ్రీ డా.కూరెళ్ల విఠలాచార్యకు సన్మానం

రామన్నపేట,ఫిబ్రవరి15 (ప్రజా జ్యోతి ): అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న శాసనసభ్యులు హౌమన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ల విఠలాచార్యను భారత ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాహిత్య విశిష్ట సేవలను గుర్తించి డా. కూరెళ్ల విఠలాచార్యకు పద్మ శ్రీ పురస్కారం లభించిన సందర్భంగా తన స్వగృహంలోహౌ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగుల రాజి రెడ్డి,ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, నాయకులు పున్న నరసింహ, సిరిగి రెడ్డి మల్లా రెడ్డి, గుత్తా నరసింహ రెడ్డి, పున్న రమేష్ తదతరులు ఉన్నారు.

## మిర్యాలగూడ ఎంపీడీవోగా శేషగిరి శర్మ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 15, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మండల నూతన ఎంపీడీవో గా ఎమ్. శేషగిరి శర్మ గురువారం బాధ్యతల స్వీకరించారు. బదిలీల్లో భాగంగా గతంలో ఇక్కడ పనిచేసిన గార్లపాటి జ్యోతిలక్ష్మి సంగారెడ్డి జిల్లాకు బదిలీపై వెళ్లగా, ఆమె స్థానంలో వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో పనిచేస్తున్న శేషగిరి శర్మ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన శేషగిరి శర్మకు సిబ్బంది సాదరంగా ఆహ్వానం



పలికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ కరుణాకర్ రావు, ఎంపీ ఓ వీరారెడ్డి, ఏపీవో కళావతి,పి ఆర్ ఏ ఇ ఆదినారాయణ, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, జూనియర్ అసిస్టెంట్ పోశయ్య, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ సిబ్బంది ఉన్నారు.

# నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

మోతె ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి ): గురువారం మండల పరిధిలోని హుస్సేనాబాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బి యాదవేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హుస్సేనాబాద్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మరబోయిన లింగయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ శాఖ కార్యదర్శి కొమ్ము వెంకన్న, హుస్సేనాబాద్ కాంగ్రెస్ గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లాల సైదులు, కాంగ్రెస్ నాయకులు కుందూరు ఉపేందర్ రెడ్డి, కాటేపల్లి మల్సూర్,నిమ్మరబోయిన గోపాల్, కాటేపల్లి నవీన్, కాటేపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# చీదెళ్ళలో గోపయ్య సమేత శ్రీలక్ష్మీ తిరుపతమ్మ జాతర

## దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చీదేళ్ళ గ్రామంలో వంద సంవత్సరాల క్రితం కొలువై ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీలక్ష్మీ తిరుపతమ్మ జాతర పోస్టర్లను దేవాలయకమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. చీదేళ్ల గ్రామంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో కుల మతాలకతీతంగా అన్ని మతాలవారు కలిసి అంగరంగవైభవంగా జరుపుకునే పెద్ద పండుగ ఈజాతర. ఈ పండుగకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా, ఆ గ్రామ మాజీసర్పంచ్ పరెడ్డి సీతారాం రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 22 నుండి 29 వరకు జాతరను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలందరూ, పరిసర మండల ప్రజలు అందరూ శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరకు వచ్చి





దర్శించుకొని తరించాలని అన్నారు . కమిటీ వైస్ చైర్మన్ దేశగాని రాజీవ్ గాంధీ గౌడ్ మాట్లాడుతూ దేవతామూర్తుల దర్శనం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ, పర్యవేక్షణలో జాతర నిర్వహించ బడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బిజీగ గోపి గురుస్వామి, గొట్టిపర్తి గోవింద్, జాల సైదులు, అనంతుల అంజయ్య, బొమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, కీర్తి యలమంచయ్య గౌడ్,జూలకంటి రాజశేఖర్ రెడ్డి, వెన్న అమృతా రెడ్డి, కీర్తి వెంకట్రావ్ గౌడ్ కొండ మీది రాములు, మారోజు వేణు, మద్రిపల్లి సీతారాములు, రాయిాశెట్టి తిరపయ్య,గోపయ్య తదితరులు పాల్గొన్నారు.



# పలు ఉద్యోగాలలో ప్రతిభ కనబరిచిన మమత

మోతె ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి): పలు ఉద్యోగాల లలో తన ప్రతిభను కనపరిచడం బొడపట్ల మమతకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. గురుకుల ఫలితాలతో పాటు పలు ఉద్యోగాల ఎంపిక లో ప్రతిభ కనబర్చిన బొడపట్ల మమత సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని సిరికొండ గ్రామానికి చెందడంతో మంగళవారం గురుకుల బోర్డ్ విడుదల చేసిన ఫలితాల్లోను బోడపట్ల మమత ప్రతిభ కు కుటుంబ సభ్యుల తో పాటు గ్రామం లో ప్రతి ఒక్కరు మమత ప్రతిభ ను చూసి ఆనందం తో ప్రసంశలు తెలియజేస్తున్నారు. ఒకేసారి మూడు ఉద్యోగాలు లైబ్రరీ సైన్స్ విభాగంలో డి ఎల్ జే ఎల్ స్కూల్ లైబ్రేరియన్ గా ఉత్తీర్ణత సాధించింది అత్యున్నత ప్రతిభ కనబర్చి ఉద్యోగాలు సాధించిన సందర్భంగా కుటుంబ సభ్యులు బందు మిత్రులు గ్రామస్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఒకవైపు తన కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తు ఇద్దరి బాబులను చూసుకుంటూనే డీఎల్ లాంటి గొప్ప ఉద్యోగం సాధించినందుకు ఎంతో ఆనందంగా ఉందని మమత తన భర్త నవీన్ సహకారం తో పలు ఉద్యోగాల కు ఎంపిక కావడం సంతోషంగా ఉందని మీడియాకు తెలిపింది.

# అక్రమంగా ఆంధ్రా తరలిస్తున్న 20క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం, వాహనం పట్టివేత

మిర్యాలగూడ, ఫిబ్రవరి 15, ( ప్రజా జ్యోతి ): గుర్తు తెలియని వ్యక్తి వాహనంలో అక్రమంగా ఆంధ్రా ప్రాంతానికి తరలిస్తున్న 20 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యాన్ని, వాహనాన్ని గురువారం వాడపల్లి సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు వాడపల్లి ఎస్సై ఇరుగు రవికుమార్ తెలిపారు. తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి టాటా యోదా వాహనంలో సుమారు 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని మిర్యాలగూడ నుండి ఆంధ్ర వైపు తరలిస్తుండగా దామరచర్ల వద్ద పోలీసులు అడ్డుకున్నప్పటికీ ఆపకుండా వెళుతుండటంతో వాహనాన్ని వెంబడించగా,సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద వాహనాన్ని వదిలి డ్రైవర్ పారిపోవడంతో,వాహనాన్ని అదుపు లోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅక్రమ దందాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఆయన వెంట సిబ్బంది ఎం.మల్లేష్,తోట భాస్కర్ వున్నారు.





# ఘనంగా సేవా లాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు

## తెలంగాణ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు

హుజూర్ నగర్ ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి) : తెలంగాణ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మాలోతు నాగు నాయక్ ఆధ్వర్యంలో లంబాడీల ఆరాధ్య దైవం సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను గురువారం రామస్వామి గట్టు నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లంబాడి సోదరీ సోదరీమణులు నాయకులు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భూక్య కోటియా నాయక్ ఉద్యోగ సంఘ నాయకులు సైదా నాయక్ శత్రు నాయక్ మఠంపల్లి ఎంపీపీ జడ్పిటిసి లు పార్వతి కొండ నాయక్, జగన్ నాయక్, జాతీయ నాయకులు వెంకట్రామ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాల్వపల్లి తండా గ్రామ మాజీ సర్పంచ్ మాలోతు సుజాత సక్రు నాయక్, గిరిజన శక్తి ప్రధాన కార్యదర్శి కళావత్ మధు నాయక్, టెక్నికల్ అసిస్టెంట్ మాలోతు శ్రీను నాయక్, సిరి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ భానుతు నాగు నాయక్, పూజారి బానోతు నాగేశ్వరరావు, డాక్టర్ సుధాకర్ నాయక్, బానోతు వెంకటేశ్వర్లు మాలోతు చింటూ నాయక్, మాలోతు రవీందర్ నాయక్, భానుతు పాండు నాయక్, శివ నాయక్ తులసిరామ్ నాగేశ్వరరావు మూడ్ నాగేశ్వరరావు, రవి నాయక్ రమేష్ నాయక్ రవి నాయక్ సురేష్ లక్కీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్

## కరంటోతు నరసింహ నాయక్



చౌటుప్పల్ ఫిబ్రవరి 15( ప్రజాజ్యోతి ) బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ అని ఎనగండి తండా మాజీ సర్పంచ్ కరంటోత్ నరసింహ నాయక్ అన్నారు. గురువారం చౌటుప్పల్ మండలం ఎనగండి తండా లో సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ కరెంటోతు నరసింహ నాయక్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలనేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చందు నాయక్, రాజు నాయక్, ఉప సర్పంచ్ లచ్చు నాయక్,శంకర్ నాయక్, రాజు నాయక్, భాస్కర్ నాయక్, బొడియా నాయక్, కృష్ణ నాయక్, శ్రీను నాయక్, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



# ఈ నెల 29 లోగా సిఎంఆర్ లక్ష్యాన్ని వంద శాతం పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) జె. శ్రీనివాస్

నల్లగొండ పిబ్రవరి 15(ప్రజాజ్యోతి): రైస్ మిల్లర్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు 2022 - 23 యాసంగి కస్టం మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్) లక్ష్యాన్ని ఈ నెల 29 లోగా నూటికి నూరు శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) జె. శ్రీనివాస్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సిఎంఆర్ పై పౌరసరఫరాల అధికారులు, ఎఫ్ సిఐ అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సిఎంఆర్ పూర్తి చేయడానికి ఈనెల 29 చివరి తేదీ గా నిర్ణయించడం జరిగిందని, అందువల్ల రైస్ మిల్లర్లు రైస్ మిల్లుల వారిగా కేటాయించిన సిఎంఆర్ లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని సూచించారు.

అలాగే రైస్ మిల్లర్లకు కేటాయించిన బాయిల్డ్ రైస్ లక్ష్యాన్ని సైతం పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, ఎఫ్ సి ఐ క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ శ్రీనివాస్, ఎస్ డబ్ల్యూ సి మేనేజర్ నరసింహ, రైస్ మిల్లర్ల అసోసియేషన్ నల్లగొండ అధ్యక్షులు నారాయణ, మిర్యాలగూడ అధ్యక్షులు శ్రీనివాస్, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# నార్కట్ పల్లి నూతన తహసిల్దార్‌గా వెంకటేశ్వరరావు

నార్కట్ పల్లి ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండల తహసిల్దార్ గా వెంకటేశ్వరరావు బాధ్యత స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారణకై పోరాడుతానని ఆయన పేర్కొన్నారు. ఆయననుకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య మహారాజ్ మర్యాదపూర్వక కలిసి శాలువాలతో సత్కరించి, పూలమాలలు వేసి సన్మానించారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో కడారి శ్రీనివాస్, మహమ్మద్ గని, ఎమ్మార్ఐ తరుణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# చెరువు శిఖం కబ్జాకు యత్నం.... అడ్డుకున్న అధికారులు

పారిపోయిన కబ్జాదారులు... రెండు వాహనాలు అదుపులో

మిర్యాలగూడ, ఫిబ్రవరి 15, ( ప్రజా జ్యోతి ): పట్టపగలే కబ్జాదారులు రెచ్చిపోయారు.... చెరువు శిఖం భూములు ఆక్రమించేందుకు ప్రయత్నించారు.... సమాచారం అందుకున్న గ్రామ స్పెషల్ ఆఫీసర్ పోలీసులతో కలిసి ఘటనా స్థలానికి చేరుకునేసరికి.... కబ్జాదారులు మెల్లగా జారుకున్నారు..... సంఘటన స్థలంలో దొరికిన హిటాచి జెసిబి ని, ఓ డోజర్ వాహనాన్ని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసిన సంఘటన గురువారం మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్ నగర్ లో చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీనివాస్ నగర్ చెంతనే సర్వే నెంబర్ 247లో సుమారు 45 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న నల్లచెరువు శిఖం భూములపై కన్నేసిన



చెరువుకు మరో వైపు ఉన్న వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన కొందరు కబ్జా రాయుళ్ళు 200 హిటాచి జేసిబి వాహనాన్ని, ఓ డోజర్ బండిని, మట్టిని తరలించేందుకు ట్రాక్టర్లను తీసుకొని దర్జాగా కబ్జా కార్యక్రమంలో భాగంగా పనులు మొదలుపెట్టారు. సమాచారం అందుకున్న శ్రీనివాస్ నగర్ ప్రత్యేక అధికారి, ఐబి శాఖ డి ఇ వెంకటరమణ, ఏ ఇ రామకృష్ణ తో కలిసి ఘటన స్థలానికి చేరుకొన్నారు. అధికారుల రాకను గమనించిన



కబ్జాదారులు అక్కడినుండి గుట్టుగా జారుకున్నారు. వెంటనే డి ఇ వెంకటరమణ రూరల్ పోలీసులకు సమాచారం అందజేయడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పోలీసుల రాకను పసిగట్టిన జెసిబి, డోజర్ వాహనాల డ్రైవర్లు పారిపోవడంతో రెండు వాహనాలను పోలీసులు గుర్తించారు. ఆ వాహనాలను తరలించాలంటే ప్రత్యేక ఆపరేటర్ కావలసి రావటంతో ఘటనా స్థలంలోని ఉంచారు.డి ఇ వెంకటరమణ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

## నాంపల్లి సర్కిల్ నూతన సీఐగా జలంధర్ రెడ్డి పదవి బాధ్యతల స్వీకరణ

నాంపల్లి,ఫిబ్రవరి,15(ప్రజాజ్యోతి):నాంపల్లి మండల నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జలెంధర్ రెడ్డి గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఉన్నత అధికారుల ఉత్తర్వుల మేరకు వనస్థలిపురం పోలీస్ స్టేషన్ నుండి, బదిలీపై నాంపల్లి సర్కిల్ కి వచ్చారు.నాంపల్లి లో విధులు నిర్వహించిన సీఐ నవీన్ కుమార్ ను హెడ్ క్వార్టర్ కు అటాచ్ చేశారు. నవీన్ కుమార్ కు హాలియా కు పోస్టింగ్ ఇవ్వవచ్చని సమాచారం.



## యువత గంజాయి మత్తు బారిన పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

ప్రత్యేకాధికారి దినకర్



రాజాపేట, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి): యువత గంజాయి మత్తు బారిన పడకుండా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా నడుచుకోవాలని రాజపేట ప్రత్యేక అధికారి దినకర్ కోరారు. గురువారం రాజపేట గ్రామపంచాయతీ ఆవరణలో పారిశుద్ధ్య వారోత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభ లో ఆయన పాల్గొని మాట్లాడారు. గంజాయి సమాచారం తెలిసినవారు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందిని, అంగన్వాడి, ఆశ,ఎ. ఎన్.ఎం. ఇతర గ్రామపంచాయతీ పరిధిలోని ఉద్యోగులను చేనేత శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. పంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కూతల నాగవేణి, దాచేపల్లి రాజు, తాజా మాజీ సర్పంచ్ తాడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులునమిల మహేందర్ గౌడ్, మాజీ సర్పంచి సోమసాని రాజమల్లయ్య, గౌటే లక్ష్మణ్, నమిల కేదారి, పెద్దోళ్ల ప్రభాకర్ రా0గళ్ళ శ్రీనివాసులు, ఎర్ర గోకుల జస్వంత్, బెడిద వీరేశం, నరిశెట్టి కరుణాకర్, రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులున్నారు.

# సేవాలాల్ ఆశయా సాధన కోసం కృషి చేయాలి

తిరుమలగిరి ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి) : గిరిజనుల గురువు ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం గిరిజనులు కృషి చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు గురువారం నాడు తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్ధించిన నాటి నుండి నేటి వరకు గిరిజనులు అనాదిగా వెనుకబాటు తనానికి గురవుతున్నారని అని అన్నారు సంతు సేవాలాల్ ఆశయాలను కొనసాగిస్తూనే ఆయన జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి తెలియజేసేలా గిరిజన సంఘాలు ఐక్యంగా ఉండి కృషి చేయాలని ఆయన అన్నారు నేటి తరాలకు గిరిజనుల ఆరాధ్య దైవమైన సంతు సేవాలాల్ అంటే ఎవరో తెలియని వారు ఎందరో ఉన్నారని అన్నారు కానీ నేడు మారుతున్న శాస్త్ర సాంకేతిక విజ్ఞానానికి అనుగుణంగా సేవాలాల్ జీవిత చరిత్రతో పాటు అతను చేసిన సేవలను ప్రతి ఒక్క గిరిజనుడికి తెలియాల్సిన అవసరం ఉందని అని చెప్పారు ఇందుకోసం సంతు సేవాలాల్ జన్మదినఎన్ని పురస్కరించుకొని అతని జీవిత చరిత్రను క్లుప్తంగా కరపత్రాల ద్వారా ప్రతి ఇంటికి అందజేసి అతని సేవలను గుర్తుచేయాలని ఆయన చెప్పారు రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల ఐక్యత కోసం వారి అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని అని చెప్పారు



ఇందులో భాగంగానే సేవాలాల్ జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తూ సెలవు దినంగా ప్రకటించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని ఆయన చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం నాడు ఇందిరా, రాజీవ్ సోనియాగాంధీ నాయకత్వంలో గిరిజనులకు ప్రత్యేక చట్టాలను తీసుకువచ్చి వారికి విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించారని చెప్పారు, ఆనాడు రవీంద్ర నాయక్ నేతృత్వంలో గిరిజన సంక్షేమం కోసం కమిటీని ఏర్పాటు చేసి వారికి అన్ని సౌకర్యాలు కల్పించారని ఆయన చెప్పారు నేడు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేయగానే ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారంటీలను అమలు చేస్తున్న ఘనత ఆయనకే దక్కిందని అని చెప్పారు గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని ఏలిన నిజాం నిరంకుశ పాలనకు ప్రజలు చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్ట0గట్టారని అని చెప్పారు వారి అరాచకాలు ఆగడాలకు అంతులేకుండా పోవడంతోనే ప్రజలు ఏకతాటిపై వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించారని చెప్పారు తుంగతుర్తి నియోజకవర్గం లో ఏనాడు లేనివిధంగా తనను అన్ని వర్గాల ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించి నన్ను



ఆశీర్వదించి అసెంబ్లీకి పంపారని అని చెప్పారు రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు జిల్లా మంత్రులు కోమటిరెడ్డి ,ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అని చెప్పారు గిరిజన తండాలకు రోడ్లతోపాటు విద్యా వైద్య సౌకర్యాలు అందించేందుకు తాను సాయ శక్తుల కృషి చేస్తానని అని చెప్పారు అనవసరపు వాగ్దానాలు ఇవ్వడం తనతో కాదని చేసే పనులే చెప్తానని ఆయన చెప్పారు గతంలో తుంగతుర్తి నియోజకవర్గం లో అవినీతి అక్రమాలకు పాల్పడిన వారికి తగిన గుణపాఠం చెప్పారని ఆయన చెప్పారు తాను తన పదవి కాలంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తానని అని చెప్పారు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో గిరిజన కమిటీ భవన నిర్మాణం కోసం కృషి చేస్తానని ఆయన చెప్పారు అనంతరం సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో సంతు సేవాలాల్ కమిటీ సభ్యులు రాములు నాయక్ జమ్మిలాల్ దీప్లా నాయక్ హీరునాయక్ బిచ్చు నాయక్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరేష్ నాయకులు మూల అశోక్ రెడ్డి బత్తుల శ్రీనివాస్ సుంకర జనార్ధన్ దుంపల కృష్ణారెడ్డి కందుకూరు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## తుంగతుర్తిలో జరిగే టియుడబ్ల్యూజేఐజేయు సమావేశాన్ని విజయవంతం చేయండి

తిరుమలగిరి ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) : ఈనెల 20న తుంగతుర్తి లో జరిగే టి యు డబ్ల్యూ, ఐ జే యు జిల్లా సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి శంకరమంచి రవీందర్ శర్మ , ఐ జే యు జిల్లా ఉపాధ్యక్షులు పండ్లకొండ గంగాధర్, కార్యదర్శి బైరబోయిన వెంకటేశ్వర్లు కోరారు గురువారం నాడు తిరుమలగిరి



మున్సిపల్ కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా సర్వసభ్య సమావేశం తుంగతుర్తి మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని వారు చెప్పారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు నలమాధ ఉత్త కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్, ఐజేయు జాతీయ నాయకులు కొణిజేటి సత్యనారాయణ, రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలి తోపాటు పలువురు నాయకులు హాజరుకానున్నారని వారు తెలిపారు సమావేశానికి జిల్లాలోని అన్ని మండలాల జర్నలిస్టులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు ఈ సమావేశంలో టియుడబ్ల్యూజేఐజేయు తిరుమలగిరి మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు నిమ్మల వీరస్వామి గౌడ్, కొమ్ము ప్రవీణ్ జర్నలిస్టులు చోల్లేటి రాములు జానీ ,లింగయ్య మల్లేపాక కృష్ణ రాములు నాయక్ మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు ముగింపు

చౌటుప్పల్ ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అధికారి శివకోటి హరికృష్ణ ఆధ్వర్యంలో గురువారం గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిధిగా ఎంపీటీసీ బోయ ఇందిరా సంజీవ హాజరై మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను పూర్తి చేసామని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో గ్రామంలో అంతర్గత సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు.మౌలిక వసతుల కల్పన కోసం నిధులు కేటాయించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్,బోయ అంబేద్కర్,సూర్వి రాజు, సహస్ర ఫౌండేషన్ చైర్మన్ చినుకుని శివప్రసాద్, బాతరాజు ఆగయ్య, పంతంగి జానా చారి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు మార్గదర్శనం

రాజాపేట, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి): రాజపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా మండలానికి చెందిన పలు గ్రామాల ఎస్ఎస్సి విద్యార్థులకు గురువారం మోటివేషన్ తరగతులు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి మాట్లాడారు. మోటివేషన్ స్పీకర్స్ నకిరేకంటి శ్రీనయ్య, ఎన్. వెంకటేశ్వర్లు, యాదాద్రి భువనగిరి జిల్లా డిసిఇబి అసిస్టెంట్ సెక్రటరీ బుస్సా రమేష్ లు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ చక్కటి ప్రణాళిక తయారు చేసుకొని, ఉదయం సూర్యోదయానికి ముందే నిద్రలేచి కొద్దిసేపు యోగ కార్యక్రమాలు, ధ్యానం నిర్వహించుకొని ఒత్తిడి తగ్గించుకోవాలని, ఇప్పటినుంచి



అయినా ప్రణాళిక ప్రకారం చదువుకోవాలని సూచించారు. పరీక్షలకు భయపడాల్సిన అవసరం లేదని ఆత్మవిశ్వాసం తో పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. పాఠశాలకు ఈ నెలరోజులు తప్పనిసరి హాజరుకావాలని ఉపాధ్యాయుల సహకారంతో ఆయా సబ్జెక్టుల్లో మరింత తర్ఫీదు పొందాలని తెలిపారు.

ఫలితాల కోసం ఎదురు చూడకుండా పద్ధతి ప్రకారం చదివి పరీక్షలు రాయడమే మన కర్తవ్యమని ఫలితాలు ఎలా వచ్చినా దాన్ని స్వీకరించి ముందుకు పోవాలని సూచించారు.అదే విధంగా ప్రతి ఒక్కరు అబ్దుల్ కలాం, వివేకానంద లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెంపొందించుకోవలన్నారు. జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని దాన్ని సాధించడం కోసం అహర్నిశలు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాముకుంట, సింగారం, కుర్రారం, బొందుగుల, పారుపల్లి, బేగంపేట, రాజపేట గర్ల్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికునికి గాయాలు



రాజాపేట ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు జామ చెట్టు భాస్కర్ ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి గాయాల పాలయ్యాడు. ఎప్పటిలాగే కల్లు గీసేందుకు చెట్టు ఎక్కగా జారి పడిపోవడంతో గాయాల పాలైన భాస్కర్ ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వం ఆదుకొని మెరుగైన చికిత్స అందించి 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయాలని గీత కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకటయ్య కోరారు. చికిత్స పొందుతున్న భాస్కర్ ను సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం పరామర్శించారు.

## పిట్ట కొంచెం కూత ఘనం

**దివ్య ఖురాన్ ను 12 గంటల్లో కంఠస్థం చేసిన బాల మేధావి అబ్దుల్ రఖీబ్**

**కోదాడ దుర్గాపురం మదర్సా లో రికార్డు సృష్టించిన బాల మేధావి రఖీబ**

**బాల మేధావి రఖీబు ను అభినందించిన మదర్సా వ్యవస్థాపకులు మౌలానా అబ్దుల్ ఖాదిర్ సాహెబ్..**



కోదాడ రూరల్ ,ఫిబ్రవరి 15 ,(ప్రజాజ్యోతి): దివ్య ఖురాన్ చూసి పట్టించడమే చాలామందికి కష్టతరంగా ఉంటుంది. కాగా కోదాడ పట్టణ పరిధిలోని దుర్గాపురం మదర్సా మదీనత్ ఉలూమ్ లో ఆధ్యాత్మిక హఫీజ్ కోర్సు చదువుతున్న 12 ఏళ్ల బాలుడు అబ్దుల్ రఖీబ్ 12 గంటల్లో దివ్యఖురాన్ ను ఒక్క పదం తప్పు పోకుండా అనర్గళంగా కంఠస్థం చేసి మత గురువులందరినీ ఆశ్చర్యంలో ముంచేత్తేసాడు. సోమవారం మదర్సాలో మౌలానా హమీద్ ఖాస్మి ఆధ్వర్యంలో దివ్య ఖురాన్ లో నిష్ణాతులైన మత గురువుల సమక్షంలో తెలుగులో అష్టావధానం మాదిరిగా చూడకుండా ఖురాన్ పఠనం లో పరీక్ష నిర్వహించారు. తెల్లవారుజామున 4 గంటల నుండి ఆ బాలుడు దివ్యఖురాన్‌ను కంఠస్థం చేస్తుండగా ( చూడ కుండా అప్పచెబుతుండగా) ఖురానులు దగ్గర పెట్టుకుని మత గురువులు పర్యవేక్షించారు కాకా బాలు 12 గంటల్లో 20 ఘట్టాలు ఉన్న దివ్యఖురానును అచ్చు పొల్లు పోకుండా కంఠస్థం చేసి రికార్డు సృష్టించాడు. ఈ సందర్భంగా మదర్స సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## సూర్యాపేటలో ఘనంగా కామ్రేడ్ ధర్మబిక్షం 102వ జయంతి

**ధర్మబిక్షం జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం.**

**విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు.**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):ధర్మ బిక్షం జీవిత పుస్తకం లోని ప్రతి పేజీ ప్రతి మాట ప్రతి అక్షరం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 102 వ జయంతి సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ నవాబుపై ప్రజాసైన్యంతో తిరుగుబాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ధర్మభిక్షం అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నిజాం నవాబు పాలన కింద ఉన్న సూర్యాపేటలో విద్యార్థులకు హాస్టల్ పెట్టి వారికి విద్యాబుద్ధులతో పాటు సామాజిక చైతన్యాన్ని నేర్పించాడన్నారు.నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన ఘనత ఆయనదే అన్నారు.గీత పనివారల కార్మికుల సమైక్యతను స్థాపించి స్వచ్ఛమైన ప్రకృతి పానీయమైన కల్లును ఆహార పానీయమని,విటమిన్లు పోషకపదార్థాలు కలిగిన కల్లును రక్షించుకోవాలని ఆయన చేసిన ఉద్యమం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు.ప్రతి ఒక్కరూ ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,సిపిఐ ఎమ్మెల్ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి,గీత పనివారాల రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ములకలపల్లి రాములు,ఎ ఐ టి యు సి ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ మట్టపల్లి సైదులు,ఖమ్మంపాటి రాము,దీ కొండ శ్రీనివాస్,రేగటి లింగయ్య,బూర రాములు,పోలగని రవి గోపగాని రవి వాడపల్లి గోపి వాడపల్లి ప్రభాకర్తదితరులు పాల్గొన్నారు.

## మద్యం వేలానికి టెండర్లు వేసిన జాతర నిర్వాహకులు

**ఖరీదుగా మారిన చిన మేడారం జాతర........**

**అడుగడుగునా భక్తుల నిలువు దోపిడీకి టెండర్లు వేసిన నిర్వాహకులు..........**

**సంబంధిత శాఖల నిర్లక్ష్యం హస్తంతో కార్యకలాపాలు......**

రాజాపేట, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి): రాజపేట మండలంలోని చిన్న మేడారం జాతర నిర్వాహకులు అధికారుల అండదండలతో అక్రమ ధనార్జనకు, భక్తుల నిలువు దోపిడీకి టెండర్లు పూర్తి చేశారు. ఏకంగా ఎక్సైజ్ పోలీసు శాఖల అధికారుల కళ్ళు కప్పి బెల్ట్ షాపులకు టెండర్ వేశారు. అందుకోసం ఓ వ్యక్తికి 45 వేల రూపాయలకు టెండర్ ఖరారు చేసి డబ్బులు వసూలు చేశారు. టెండర్ దక్కించుకున్న సదరు వ్యక్తి జాతరలో ఎన్నైనా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసుకోవచ్చని ఎంత ధర కైనా మద్యాన్ని విక్రయించుకోవచ్చని నిర్వాహకులు అభయం ఇచ్చారు. అందుకోసం అధికార పార్టీ ప్రతినిధులతోనూ, ఎక్సైజ్ పోలీసు అధికారులతో ఎలాంటి ఇబ్బందులు ఉండబోవని తాము అన్ని చూసుకుంటామని నిర్వాహకులు మద్యం టెండర్లు దక్కించుకున్న వ్యక్తికి అభయమిచ్చారు. మద్యం టెండర్లతోపాటు అధికారులను అడ్డం పెట్టుకొని అనేక అక్రమ టెండర్లు వేసి 15 నుండి 20 లక్షల రూపాయల ఆదాయాన్ని భక్తుల నుండి వసూలు చేసేందుకు నిర్వాహకుల సిద్ధంగా ఉన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి చిన్న మేడారం జాతర నిర్వాహకులు భక్తుల ఆర్థిక దోపిడీని కొనసాగిస్తూనే ఉండగా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. కోరిన కోరికలు తీర్చే పేదల దేవతలుగా చెప్పుకుంటున్న సమ్మక్క సారలమ్మ దర్శనం చిన్న మేడారంలో ఖరీదుగా మారడం పట్ల భక్తులు అసంతృప్తికి లోనవుతున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి తమ నిజాయితీని చాటుకోవాలని కోరుతున్నారు. రాజపేట మండలంలో చల్లూరు, లక్ష్మక్కపల్లి మేడారం జాతరలు పేదలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి ఖర్చు లేకుండా దర్శనాలు మొక్కులు కానున్న నేపథ్యంలో చిన్న మేడారం జాతర నిర్వాణ పరిస్థితి ఈ విధంగా ఉండడం విశేషం. చిన్న మేడారం జాతరలో మద్యం విక్రయ టెండర్ల పై సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులను ఫోన్ ద్వారా వివరణ కోరే ప్రయత్నం చేయగా వారు స్పందించలేదు.

## గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య ఉద్యోగులను ఘనంగా సన్మానించారు

రాజపేట ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలోబిపారిశుద్ధ వారోత్సవాల్లో భాగంగా గ్రామాన్ని ప్రతినిత్యం శుభ్రంగా ఉంచుతున్నటువంటి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య ఉద్యోగులను ఈరోజు ఎంపిటిసి బుడిగే రేణుక ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెత్త, మట్టి,మాల, మూత్రలతో నిండిన మురికి కాలువలను నిత్యం గ్రామంలోని అన్ని వీధి లను శుబ్రం చేసి మా గ్రామానీ మల్లె



పువ్వొలిగా శుబ్రం చేస్తూన్న వారి కృషి ఎంతో గొప్పదని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పూర్ణచంద్రారావు . గ్రామ పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిపె పెంటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్ , యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యదేష్ , యూత్ కాంగ్రెస్ నాయకులు కటకం గణేష్ ,కటకం ప్రశాంత్ , సంపత్, రచ్చ నరసింహులు పాల్గొన్నారు.

# సంస్థాన్ నారాయణపురం పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ

**ఓ మాజీ ప్రజా ప్రతినిధి హస్తం...?**
**భారీ ఎత్తున డబ్బులు చేతులు మారినట్లు ఆరోపణలు...**
**ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ కోసం నకిలీ ధ్రువీకరణ పత్రాలు తయారీ...**
**పంచాయతీ కార్యాలయంలో పన్ను వసూలు రసీదుల దొంగతనం...**
**ఉమ్మడి నల్లగొండ జిల్లా పేరుతో దొంగ ముద్ర తయారీ...**
**చౌటుప్పల్ రిజిస్టార్ పట్టివేత...**
**పోలీసులకు ఫిర్యాదు చేసిన పంచాయతీ కార్యదర్శి నరేష్...**

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి) : ఇంటి స్థలం ధ్రువీకరణ పత్రం కోసం గ్రామపంచాయతీ పేరున నకిలీ పత్రాలు సృష్టించి ఏకంగా పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసిన సంఘటన సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జరిగింది. ఇందుకోసం ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రామపంచాయతీ కార్యదర్శి పేరున ఒక ముద్రను తయారు చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి పన్ను వసూలు రసీదులను దొంగిలించారు. దీనితో గ్రామపంచాయతీ పేరున ధ్రువీకరణ పత్రాన్ని తయారుచేసి దానిపై పంచాయతీ కార్యదర్శి సంతకాలను ఫోర్జరీ చేయడం జరిగింది. ఇలాంటి తప్పుడు పత్రాలను తయారు చేయడం కోసం లక్షల రూపాయలు చేతులు మారినట్లు తెలుస్తోంది. వివరాలలోకి వెళ్తే సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో గురువారం గ్రామ సభ జరిగింది. కొందరు ప్రజలు తప్పుడు దృవపత్రాలపై కార్యదర్శి నరేస్ ను నిలదీశారు. తప్పుడు దృవపత్రాల సృష్టించిన దానిపై, దానిని మాఫీ చేయడం కోసం ఏకంగా కార్యదర్శి కే లంచాలు ఇవ్వాలని ప్రయత్నం చేసినట్లు గ్రామ సభలో ప్రజలు ఆరోపణలు చేశారు. దీనితో చేసేది లేక పంచాయతీ కార్యదర్శి నరేష్ తప్పుడు ధ్రువ పత్రాల తయారీ విషయాన్ని గ్రామ సభలో వివరించారు. గ్రామానికి చెందిన ఏపూరి శివయ్య తన ఇంటి స్థలం ధ్రువీకరణ పత్రం కోసం పంచాయతీ కార్యదర్శి వద్దకు వస్తే తాను ఇవ్వలేనట్లు చెప్పారు. ఆ స్థలం నీ పేరు లేదని ఆన్లైన్లో ఎక్కలేదని తాను ధ్రువపత్రం ఇవ్వలేనని చెప్పానని తెలిపారు. ఏపూరి శివయ్య దీనితో ఓ మాజీ ప్రజాప్రతినిధిని ఆశ్రయించినట్లు తెలిసింది. అతడు తన నైపుణ్యాన్ని ప్రదర్శించి 92 గజాల స్థలం కోసం ఓ తప్పుడు దృవపత్రాన్ని తయారుచేసి ఉమ్మడి నల్లగొండ జిల్లా పంచాయతీ కార్యదర్శి పేరుతో ముద్రను తయారు చేసి ఆ పత్రంపై వేశాడు. ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి నరేష్ సంతకాన్ని ఏకంగా ఫోర్జరీ చేశారు. పన్ను వసూలు రసీదును సైతం తయారు చేసి ఇచ్చాడు. ఈ ధ్రువపత్రాన్ని గత సంవత్సరం డిసెంబర్ నెల 20వ తేదీన సృష్టించారు. ఈ ధ్రువీకరణ పత్రంతో ఏపూరి శివయ్య చౌటుప్పల్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి రిజిస్ట్రేషన్ కోసం వెళ్లారు. కానీ ప్రస్తుతం ఈ - పంచాయతీ వెబ్సైట్ ద్వారా రిజిస్టార్లు నిజా నిజాలను నిర్ధారిస్తున్నారు. ఈ ధ్రువీకరణ పత్రం ఆన్లైన్లో లేకపోవడంతో రిజిస్టార్ కు అనుమానం వచ్చి పంచాయతీ కార్యదర్శినీ సంప్రదించారు. ఇలాంటి ధ్రువీకరణ పత్రం ఎలా ఇచ్చారని ప్రశ్నించడంతో కార్యదర్శి కంగుతిన్నారు. వెంటనే రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి ఈ ధ్రువీకరణ పత్రం తాను ఇవ్వలేదని, తన సంతకాలు ఫోర్జరీ చేశారని, తప్పుడు ముద్రలతో ధ్రువీకరణ పత్రం తయారు చేసుకున్నారని స్పష్టం చేశారు. వెంటనే సంస్థాన్ నారాయణపురం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కార్యదర్శి నరేష్ తెలిపారు. గ్రామపంచాయతీ నుంచి కొన్ని పన్ను వసూలు రసీదులు సైతం దొంగిలించబడ్డాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఈ పంచాయతీ వెబ్సైట్ ద్వారానే ధ్రువీకరణ పత్రాలను పొందుపరుస్తున్నట్లు కార్యదర్శి తెలిపారు. ఇదిలా ఉండగా గతంలోనూ ఇదే మాదిరి పలు తప్పుడు ధ్రువపత్రాలను సృష్టించి లక్షల రూపాయలను ఆ మాజీ ప్రజా ప్రతినిధి ప్రజల నుంచి వసూలు చేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తప్పుడు దృవపత్రాల పై పంచాయతీ కార్యదర్శి తనకు ఫిర్యాదు చేసింది నిజమేనని ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాఘవేందర్ తెలిపారు.



**ఏపూరి శివయ్య పై భూ యజమాని ఫిర్యాదు**

ఇప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి మా భూమిని కాచేయాలని ఏపూరి శివయ్య పన్నాగం పన్నాడని భూ యజమాని ఏపూరి గోపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనకు చెందిన భూమిని కాల్ చేయాలని చూసినా ఏపూరి శివయ్య పై చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను కోరారు.

## పారిశుద్ధ్య కార్మికుల నిస్వార్థ సేవలు

**ఎంపిటిసి సురుగు రాజమ్మ**



చౌటుప్పల్ ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి): పారిశుద్ధ్య కార్మికుల నిస్వార్థ సేవలు వెలకట్టలేని ఎంపీటీసీ సురుగు రాజమ్మ, పంచాయతీ కార్యదర్శి మోహన్ లు అన్నారు.ప్రత్యేక పారిశుద్ధ వారోత్సవాలు ముగింపులో భాగంగా దేవలమ్మ నాగారం గ్రామంలో వారం రోజులు పాటు అహర్నిశలు పనిచేసిన గ్రామపంచాయతి సిబ్బందిని ఎంపీటీసీ సురుగు రాజమ్మ, పంచాయతీ కార్యదర్శి రసమళ్ళ మోహన్లు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాములు, బొమ్మ అనసూయ, చీమర్ల గాల్లయ్య బొమ్మ యాదమ్మ,కుంటి భాగ్యమ్మ, జె ఎల్ ఎం. బొమ్మ కిషోర్,కోయిగూర నవనీత,సిలువేరు యాదయ్య,ఒంటెద్దు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి సీఐగా డి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ




తుంగతుర్తి ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి): తుంగతుర్తి సర్కిల్ నూతన సిఐ గా డి . శ్రీను తుంగతుర్తి సర్కిల్ పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ డిజిపి ఆఫీసులో విధులు నిర్వహించిన శ్రీను బదిలీల్లో భాగంగా తుంగతుర్తి సర్కిల్ కు బదిలీపై సిఐ గా వచ్చారు. గతంలో సిఐ గా పనిచేసిన బ్రహ్మ మురారి సిసిఎస్ నల్గొండకు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించారు. సందర్భంగా నూతన సీఐ మాట్లాడుతూ... స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధుల సహకారంతో ఫ్రెండ్లీ పోలీస్ గా వ్యవహరించి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రజల భాగస్వామ్యంతో శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడతానని తెలిపారు. పోలీసులంటే ప్రజలతో స్నేహభావంతో మెలిగే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, గంజాయి, డ్రగ్స్, మట్కా, పేకాట, గుట్కా, అక్రమ మద్యం మొదలగు విషయాలలో కఠిన చర్యలు తీసుకుంటామని అక్రమాలకు, దొంగతనాలకు, ప్రజల స్వేచ్ఛకు హాని కలిగించే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. అనంతరం నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ శ్రీను కు తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు, మద్దిరాల ఎస్ఐ మరియు నూతనకల్ ఎస్ఐ ల తో పాటు పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



## జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్

కోదాడ రూలర్ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి ): జర్నలిస్టులకు కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ అన్నివేళలా అండగా ఉంటుందని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్ కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని షాదిఖానాలో ఎలక్ట్రానిక్ మీడియా కోదాడ నియోజకవర్గం యూనియన్ సమావేశంలో వారు మాట్లాడారు.

ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ లో సభ్యత్వం ఉన్న జర్నలిస్టు మరణిస్తే వారి కుటుంబానికి రూ. 1లక్ష రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేస్తామన్నారు. తల్లిదండ్రులు మరణిస్తే రూ. 15,000 వేలు, అలాగే బార్య పిల్లలు అనారోగ్య గురి అయితే.. వారికి రూ10000 వేలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రాంబాబు , ప్రెస్ క్లబ్ జిల్లా నాయకులు తంగెళ్లపల్లి లక్ష్మణ్, చెరుకుపల్లి శ్రీకాంత్ కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిడుమర్తి గాంధీ, కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు పూర్ణచంద్రరావు, ప్రధాన కార్యదర్శి గంధం వెంకటనారాయణ, కోశాధికారి చీమచంద్రశేఖర్ ఉపాధ్యక్షులు సురేష్, సహాయ కార్యదర్శి శ్రీహరి, మహమ్మద్ వాసు,దినేష్,సునీల్,నజీర్,హరీష్, అశోక్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే వల్ల మహిళలకు శారీరక మానసిక దృఢత్వం

**కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఎస్సై**

చండూరు ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి ) ఈనెల 11న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన 9 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి షోటొకన్ కరాటే టోర్నమెంట్ లో స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి, మెడల్స్ సాధించిన సందర్భంగా గాంధీజీ స్కూల్లో ఏర్పాటుచేసిన అభినందన సభలో ఎస్సై ఉప్పు సురేష్ విద్యార్థులకు మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ ను అందించి అభినందించారు. మెడల్స్ తీసుకున్న వారిలో ఐదుగురు విద్యార్థులు ఐశ్వర్య, అన్నవరం, చక్రధర్, అనన్య, జ్ఞానేష్, నలుగురు సిల్వర్ మెడల్స్ శ్రీనిధి, విష్ణు, జోహాఫ్సీన్, మెహర్, నలుగురు విద్యార్థులు బ్రాంజ్ మెడల్స్ మదిహ, తరుణి, సాయి శ్రీ, సహస్ర లు ఉన్నారు.ఈ సందర్భంగా ఎస్.ఐ. మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతిరోజు దేశంలోని ఏదో ఒక ప్రాంతంలో బాలికలు, ఆడపిల్లలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, ఇలాంటి తరుణంలో తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుల కోసం బయటికి పంపించాలంటేనే ఆందోళన చెందుతున్నారని అన్నారు. బాలికలకు చదువు ఒకటే సరిపోదని, వారు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు కరాటే ఎంతగానో దోహదపడుతుందని, కరాటేను నేర్చుకోవడం వలన విద్యార్థులు శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా తయారై, వారిలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని, కావున కరాటేను అందరు విద్యార్థులు విధిగా నేర్చుకోవాలని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, కరాటే ట్రైనర్ శ్రీధర్ సాగర్, ప్రిన్సిపాల్ చెరుపల్లి రామయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం

**రైస్ మిల్లర్స్ అసోసియేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు గంప నాగేందర్**



భువనగిరి ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి న్యూస్: గురువారం నాడు కలెక్టరేటు కాన్ఫరెన్స్ హాలులో పదవ తరగతి పరీక్షలకు ప్రత్యేక తరగతుల నిర్వహణలో విద్యార్థులకు అల్పాహార పంపిణీ కార్యక్రమానికి ఆర్థిక తోడ్పాటు అందించేందుకు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున 4 లక్షలు,జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంపా నాగేందర్ తల్లి మంచాల సరోజనమ్మ పేరు మీద ఒక లక్ష రూపాయలు,ఆత్మకూర్ మండలంలోని సోనాలికా షోరూమ్ వారు 25 వేల రూపాయల చెక్కులను జిల్లా కలెక్టరు సమక్షంలో జిల్లా విద్యాశాఖ అధికారికి అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ.దాతలు ముందుకు వచ్చి పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు అల్పాహారం పథకం అందించడం అభినంద నీయమని,ఈసందర్భంగా వారికి ధన్యవాదాలు తెలుపు తున్నానని అన్నారు.అలాగే ఈ ఆర్థిక సహాయం అందిం చడంలో ముందున్న జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి లను అభినందించారు.సమాజానికి తోడ్పడే ఇలాంటి సేవా కార్యక్రమాలలో దాతలు ముందుండాలని అన్నారు. అల్పాహార పథకం పదవతరగతి పిల్లలకు సహాయకారిగా వుంటుందని, జిల్లాలోని 17 మండలాలకు గాను యాదగిరిగుట్ట, రాజపేట,వలిగొండ 3 మండలాలలో దాతల సహకారంతో అల్పాహారం అందించడం జరుగుతున్నదని, మిగిలిన 14 మండలాలకు సంబంధించి,అందించిన ఆర్థిక తోడ్పాటుతో 4001 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షల వరకు ప్రతి రోజూ పండ్లు,చుడువా ఉప్మా,ఉడకబెట్టిన గింజలు బిస్కట్స్ అందించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతి పరీక్ష ప్రతి విద్యార్థికి టర్నింగ్ పాయింట్ అని,పరీక్షల పన్నద్ధంలో భాగంగా వారికి నిర్వహించే ప్రత్యేక తరగ తులలో విద్యార్థులు ఇంకా కాసేపు చదువు కోవడానికి వీలుగా అల్పాహారం అందిస్తే ఎంతో తోడ్పాటు అందుతుందని,ఈ అల్పాహార కార్యక్రమాన్ని పక్కాగా క్వాలిటీగా,టైం ప్రకారం పిల్లలకు అందించాలని,అలాగే చదువులో వెనుకబాటువున్న విద్యార్థుల పట్ల మరింత ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,

ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత చెందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సెక్రటరీ పి,నాగభూషణం మాట్లాడుతూ. ఇలాంటి ఉపయోగకరమైన కార్యక్రమాలలో ముందుం టామని,ధాన్య కొనుగోళ్లలో జిల్లా యంత్రాంగం అందించిన,తోడ్పాటుతో రైతుల నుండి ధాన్యం కొనుగోళ్లు పక్కాగా పూర్తి చేయడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులను జిల్లా కలెక్టరు సన్మానించారు.

సివిల్ సప్లై జిల్లా మేనేజర్ గోపికృష్ణ,జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డీ, రైస్ మిల్లర్స్ ప్రతినిధులు,ప్రభుత్వ పాఠశాలల ప్రధానో పాధ్యా యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పద్మ శ్రీ డా.కూరెళ్ల విఠలాచార్యకు సన్మానం



రామన్నపేట,ఫిబ్రవరి15 (ప్రజా జ్యోతి ): అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న శాసనసభ్యులు హారామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ల విఠలాచార్యును భారత ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాహిత్య విశిష్ట సేవలను గుర్తించి డా. కూరెళ్ల విఠలాచార్యకు పద్మ శ్రీ పురస్కారం లభించిన సందర్భంగా తన స్వగృహంలోహా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగుల రాజి రెడ్డి,ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, నాయకులు పున్న నరసింహ, సిరిగి రెడ్డి మల్లా రెడ్డి, గుత్తా నరసింహ రెడ్డి, పున్న రమేష్ తదతరులు ఉన్నారు.

## పెద్దవూర ఎస్సైను మర్యాదపూర్వకలసిన పాండు నాయక్



పెద్దవూర ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని నాయనవని కుంట తండా గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామావత్ పాండు నాయక్,నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పి. వీరబాబు ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోరామావత్ వినోద్ నాయక్. రమేష్ నాయక్ సైదా నాయక్ మరియు తుంగతుర్తి కాంగ్రెస్ నాయకులు జూపల్లి వెంకన్న తదితరులు కలవడం జరిగింది.

## పట్టభద్రుల ఓటు నమోదు గడువు పెంపు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి): పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోవడానికి ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించిందని గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.01-11-2020 నాటికి పట్ట బద్ధులై ఉన్నవారు 14-03-2024 వరకు నమోదు చేసుకోవాలని తెలిపారు.ఆన్లైన్లో ఫారం-18ను నింపిన లేదా ఆన్లైన్లోనైనా ఓటర్ కార్డు ఆధార్ కార్డు పాస్ ఫోటో డిగ్రీ పట్టా జిరాక్స్ ఫోన్ నెంబర్ ఈమెయిల్ ఐడి ఇతర వివరాలను మీసేవ సెంటర్లలో కానీ,తహసిల్దార్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

## ఈకేవైసీ చేయాలా..? వద్దా..?

# ఆందోళనలో వినియోగదారులు

నిడమనూరు, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ వినియోగదారుల్లో ఈకేవైసీ చేయాలా ..? వద్దా..? అనేది పెద్ద సమస్యగా మారింది. దీంతో గ్రామాల నుంచి పట్టణాల వరకు వినియోగ దారులు గ్యాస్ ఏజెన్సీల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు లేవని కొన్ని గ్యాస్ ఏజెన్సీలు చెబుతున్నప్పటికీ మరికొన్ని గ్యాస్ ఏజెన్సీ ఈకేవైసీ చేస్తూ పోతున్నాయి. దీంతో ఈ కేవైసీ చేయడం వల్ల కలిగే ఉపయోగం కానీ, చేయకపోతే ఏం జరుగుతుందో తెలియక వినియో గదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. దీంతోపాటు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ అందిస్తామంటూ మహాలక్ష్మి పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించనుంది.



దీంతో గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ చేయించుకుంటేనే 500 రూపా యలకు గ్యాస్ లభిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీంతో గ్యాస్ వినియోగదారులకు అర్థం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు గ్యాస్ ఏజెన్సీలు కేవలం ఉజ్వల (ప్రధానమంత్రి సడక్ యోజన) పథకం ద్వారా గ్యాస్ లబ్ధిదారులకు మాత్రమే ఈకేవైసీ చేయించాలని సూచిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 6,08,701 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో జనరల్ విభాగంలో 4,76,748 బీ దీపం కనెక్షన్ ద్వారా 72,209బీ ఉజ్వల పథకం ద్వారా 59,744 కనెక్షన్‌లు ఉన్నాయి. దీంతో పాటు సి ఎస్ ఆర్ ( కార్పొరేషన్ సోషల్ రెస్పాన్స్) ద్వారా మరో 2000 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి.

**ఈకేవైసి అంటే...!!!**

ఇటీవల ప్రతి గ్యాస్ వినియోగదారుడు నోటి నుంచి వెలుపడుతున్న పదం ఈకేవైసీ. అసలు ఈకేవైసీ అంటే ('ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్) వినియోగదారుని యొక్క వివరాలను కంప్యూటర్ ద్వారా పొందుపరచడం అనేది దీని అర్థం. గత కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉచిత గ్యాస్ కనెక్షన్ లు ప్రస్తుతం ఎవరి పేరు మీద ఉన్నాయి..? ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన వ్యక్తులే వాడుతున్నారా ..? లేదా..? లబ్ధిదారులు మరణిం చారా..? లబ్ధిదారుల నుంచి వేరే వ్యక్తులకు బదిలీ అయ్యాయా...? అనే అంశాలను తెలుసుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం ఈకేవైసీ చేయించడం తప్పనిసరి అని సూచించింది.

ఈకేవైసీ చేయించడంతో గత లబ్ధిదారుల తో పాటు కొత్తగా అర్హత ఉన్న వారిని కూడా గుర్తించడానికి, సబ్సిడీని అందించడానికి సులువుగా ఉంటుందని ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈకేవైసీ చేయించాలని రాష్ట్రప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి సూచనలు చేయలేదు. కాగా హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ అన్ని రకాల గ్యాస్ వినియోగదారుల ఈకేవైసీ చేస్తుండగా, ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ మాత్రం కేవలం ఉజ్వల కనెక్షన్ లకు మాత్రమే ఈకేవైసీ చేస్తున్నారు.

**-500రూపాయల గ్యాస్ వర్తించేనా...?**

కొత్తగా ఏర్పడిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ అందిస్తున్నట్లు ప్రకటించిన విషయం అందరికి తెలిసిందే. కానీ ఈకేవైసీ చేయిస్తేనే 500 రూపాయల గ్యాస్ వర్తిస్తుందా..? అనే సందేహం వినియోగదారులలో వినిపిస్తుంది. మహాలక్ష్మి పథకానికి (500 రూపాయలకే గ్యాస్) ఈకేవైసీ కి ఎలాంటి సంబంధం లేదని అధికారులు పేర్కొంటున్నా. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న వారికి మాత్రమే వర్తిస్తుంది. దీంతోపాటు మహాలక్ష్మి పథకానికి ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి దిశ నిర్దేశాలు ప్రకటించలేదు. ఈకేవైసీ చేయించకపోతే మహాలక్ష్మి పథకం వర్తించదు అనే అపోహాల ను వినియోగదారులు పట్టించుకోవద్దని పౌరసరపారాధి కారులు పేర్కొంటున్నారు. మహాలక్ష్మి పథకానికి ఈకేవైసికి సంబంధం లేదు-డిఎస్ వొ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అందించనున్న మహాలక్ష్మి పథకానికి ఈకేవైసీతో సంబంధం లేదు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ వినియోగదారుల వివరాలు తెలుసుకోవడానికి ఈకేవైసీ ఏర్పాటు చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి కానీ, 500 రూపాయలకు గ్యాస్ కు కానీ ఎలాంటి సంబంధం లేదు.

## గ్రామపంచాయతీ అభివృద్ధి పనులను అడ్డుపడుతున్న మాజీ సర్పంచి కృష్ణారెడ్డి



అనంతగిరి ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి): గ్రామ పంచాయతీ నిధులతో మంజూరైన అభివృద్ధి పనులకు మాజీ సర్పంచి బద్దం కృష్ణారెడ్డి అడ్డుపడుతున్నారని కాంగ్రెస్ నాయకుడు గునుకుల గోపాల్ రెడ్డి ఆరోపిస్తున్నారు.గురువారం శాంతినగర్ గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామ అధికారి ఆధ్వర్యంలో మంజూరైన 15 లక్షల రూపాయల అభివృద్ధి పనులు చేయకుండా ఇష్టారీతిగా ప్రవర్తిస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన డ్రైనేజీ నిర్మాణ పనులు తనకు నచ్చినట్లుగా చేయాలని అధికారులను అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.గతంలో వారి కుటుంబ సభ్యులు గ్రామ పాలకులుగా ఉన్న మా నాయకులు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయలేదని అన్నారు. మాకు అవకాశం వచ్చినప్పుడు మాపై కక్ష కట్టినట్లుగా ప్రవర్తిస్తున్నాడని అన్నారు. గ్రామాలలో విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి కావాలని మాపై బురద చల్లేందుకు కుట్రలు చేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామనాయకులు తదితరులు పాల్గొన్నారు.